జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ సోమవారం 6 జూలై 2026 సంపుటి : 16 సంచిక : 146 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, విశేషం: మృగశిర కార్తె, సూర్యోదయం: 5:31 । సూర్యాస్తమయం: 6:33 చంద్రోదయం: 11:02 । చంద్రాస్తమయం: 10:38 తిథి: బహుళ షష్ఠి ఉ. 9:29 వరకు, తదుపరి సప్తమి, నక్షత్రం: పూర్వాభాద్ర మ. 12:51 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర యోగం: సౌభాగ్యం మ. 1:30 వరకు, తదుపరి శోభ, కరణం: వణిజ ఉ. 9:29 వరకు, తదుపరి భద్ర రా. 9:06 వరకు, తదుపరి బవ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# ఆందోళనలో అన్నదాతలు

- జూన్ నెల ముగిసినా అంతంతగానే వర్షాలు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- వరుణుడిపై భారం వేసి ప్రారంభించిన సాగు పనులు





**భీమ్‌గల్**

వానాకాలం ప్రారంభమై నెలరోజులు గడిచినా భారీ వర్షం కరువైంది. యాసంగి ముగిసి వానాకాలం పంటల సాగుకు సిద్ధమవుతున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. అడపాదడపా ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడం, చిన్నపాటి తుంపర్లు వచ్చి పోవ డం మినహా ఇప్పటివరకూ ఒక్క భారీ వర్షం కురవలేదు. దీంతో వానకాలం ఆరంభంలోనే రైతన్నల్లో గుబులు మొదలైంది. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సాధారణం కన్నా తక్కువగా కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతన్నకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. వాస్తవానికి జూన్ చివరి వా రంలో సగటు వర్షపాతం కూడా నమోదుకాలేదు. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాం తాల్లో రైతులు పంటల సాగుకు సిద్ధమయ్యారు. భీమ్‌గల్ వ్యవసాయ డివిజన్‌లో 99 శాతం మంది రైతులు వరిని సాగుచేస్తుండగా, ఇప్పటికే పనులు ప్రారంభించారు. యాసంగి సీజన్ ముగియగానే తమ వ్యవసాయ భూముల్లో జీలుగ విత్తనాలు వేయడం సాంప్రదాయకంగా వస్తోంది. వాస్తవానికి వరి కోతలు ముగియగానే రైతులు తమ నేలలను దుక్కి దున్ని అందులో జీలుగ విత్తనాలు చల్లుతారు. ఈ జీలుగ విత్తనాలు రెండు మూడు వర్షాలు ఏకధాటిగా కురియగానే నిలువెత్తు ఏపుగా పెరుగుతాయి. వీటిని రైతన్న ట్రాక్టర్‌తో పొలంలోనే పచ్చిరొట్టగా దమ్ము చేస్తాడు. దీంతో తన భూమికి బలం చేకూరుతుంది. ఇది పొలానికి సహజ సిద్ధమైన ఎరువులా ఉపయోగపడుతుంది. అయితే ఈ ఏడాది ఇప్పటివరకు వర్షాల జాడ లేకపోవడంతో జీలుగ విత్తనాలు చల్లి వర్షం కోసం ఎదురు చూసిన రైతన్నకు నిరాశే మిగిలింది. వానలు లేక జీలుగ పంట - మిగతా 2లో

## వీబీ జీరామ్‌జీ పథకం కింద
# రూ.308 కూలి చెల్లింపు



**నిజామాబాద్ :** జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్–గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్(వీబీ–జీరామ్‌జీ)గా కేంద్రం నామకరణం చేసి ఈ నెల నుంచే అమలులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా జిల్లాలో కూలీలకు 40 లక్షల పనిదినాలను ఖరారు చేశారు. గతంలో ఒక కుటుంబానికి ఏడాదికి వంద రోజులు మాత్రమే పని కల్పించేవారు. కొత్త చట్టం ప్రకారం ప్రతి గ్రామీణ కుటుంబానికి ఏడాదికి 125 రోజులు పని కల్పించనున్నారు. ఇప్పటికే ఈ–కేవైసీ పూర్తయిన పాత ఉపాధి హామీ జాబ్ కార్డుల స్థానంలో కొత్తగా డిజిటల్ భద్రతా ఫీచర్లతో కొత్త వాటిని కూలీలకు ఇవ్వనున్నారు. ఉపాధి హామీ కింద కూలీ రూ.307 ఉండేది. ఇటీవల రూపాయి పెంచడంతో రూ.308 కూలి నిర్ణయించారు.

## ఎస్సారెస్పీకి నీళ్లు రాకపోతే
# జిల్లాకు కాళేశ్వరమే దిక్కు

- కాళేశ్వరం జలాలను ఎత్తిపోసి..రైతులను ఆదుకోవాలి
- నీళ్లు వృథా అవుతున్నా.. చోద్యం చూస్తున్న ప్రభుత్వం
- రాజకీయ కక్షసాధింపులు ఆపి కన్నెపల్లి పంపులు ఆన్ చేయండి
- కాళేశ్వరం పంప్‌హౌస్‌లు ఆన్‌చేయకపోతే రైతుల పక్షాన మేమే ఆన్‌చేస్తాం
- మీకు చేతకాకపోతే కేసీఆర్‌కు అప్పజెప్పండి.. 15రోజుల్లో నీళ్లు నింపి చూపిస్తాం
- మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



**మోర్తాడ్**

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తక్షణమే కన్నెపల్లి పంప్‌హౌస్ మోటర్లు ఆన్‌చేసి కాళేశ్వరం జలాలను ఎత్తిపోసి రిజర్వాయర్లు నింపి రైతులకు సాగునీరు ఇవ్వాలని మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఉన్న రాజకీయ కోపంతో, కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నిరుపయోగంగా మార్చి తెలంగాణ రైతాంగం కడుపు కొట్టొద్దని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హితవు పలికారు. ఆదివారం మోర్తాడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వేముల మాట్లాడారు. తక్షణమే కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద మోటర్లు స్టార్ట్ చేసి అన్నారం, సుందిళ్ల మీదుగా - మిగతా 2లో

# పరికరాల మరమ్మతుల్లో జాప్యం

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి అత్యాధునిక వైద్య పరికరాలు, యంత్రాలను సమకూర్చింది. అయితే, సరైన నిర్వహణ లేకపోవడంతో అవి తరచూ చెడిపోతున్నాయి. వాటికి మరమ్మతులు చేసే నిపుణులు అందుబాటులో లేరు. దీంతో సకాలంలో వైద్య పరీక్షలు, వాటి తాలూకు ఫలితాలు అందక పేద రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



# వీబీ జీరామ్‌జీ పథకం కింద
# రూ.308 కూలి చెల్లింపు

**నిజామాబాద్ :** జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్–గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్(వీబీ–జీరామ్‌జీ)గా కేంద్రం నామకరణం చేసి ఈ నెల నుంచే అమలులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా జిల్లాలో కూలీలకు 40 లక్షల పనిదినాలను ఖరారు చేశారు. గతంలో ఒక కుటుంబానికి ఏడాదికి వంద రోజులు మాత్రమే పని కల్పించేవారు. కొత్త చట్టం ప్రకారం ప్రతి గ్రామీణ కుటుంబానికి ఏడాదికి 125 రోజులు పని కల్పించనున్నారు. ఇప్పటికే ఈ–కేవైసీ పూర్తయిన పాత ఉపాధి హామీ జాబ్ కార్డుల స్థానంలో కొత్తగా డిజిటల్ భద్రతా ఫీచర్లతో కొత్త వాటిని కూలీలకు ఇవ్వనున్నారు. ఉపాధి హామీ కింద కూలీ రూ.307 ఉండేది. ఇటీవల రూపాయి పెంచడంతో రూ.308 కూలి నిర్ణయించారు.

**కల్పిస్తున్న ఉపాధి పనులు ఇవి..**

జారీ చేసిన చట్టంలో పలు రకాల పనులను కల్పించనున్నారు. చెక్‌డ్యామ్‌లు, కొత్తగా చెరువుల తవ్వకం, ఇంకుడు గుంతల నిర్మాణాలు ఉంటాయి. మహిళా సంఘం, పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలు, ఇందిరమ్మ ఇళ్లు, వర్క్ షెడ్లు, పంటలు నిల్వ చేసేందుకు గోదాములు, కోల్డ్ స్టోరేజీల నిర్మాణ పనులు ఉంటాయి. పశువుల షెడ్లు, మొక్కల పెంపకం కేంద్రాలు, సేంద్రియ ఎరువుల యూనిట్లు, పొలాలకు వెళ్లేందుకు దారులు, వీధుల్లో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు చేసుకోవచ్చు.

**వనమహోత్సవంలో భాగంగా...**

అక్కడక్కడా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో వనమహోత్సవంలో భాగంగా ఉపాధి హామీ కూలీలు గుంతలు



తీయడం, మొక్కలు నాటడం పనులు చేపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా గామ్రీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 26.11 లక్షలు మొక్కలు నాటే లక్ష్యం కాగా.. ఇప్పటికే 5 లక్షల వరకు మొక్కలు నాటారు. ఈ మధ్యనే పనులు ఊపందుకున్నాయి.

**జిల్లా వివరాలు**

మొత్తం జాబ్ కార్డులు :2.45 లక్షలు
సభ్యులు...: 4.28 లక్షలు
యాక్టివ్ జాబ్ కార్డులు: 1.50 లక్షలు
యాక్టివ్ సభ్యుల సంఖ్య: 2.20 లక్షలు
ప్రస్తుతం పనిచేసే కూలీలు: 10 వేలు

# ఎస్సారెస్పీకి నీళ్లు రాకపోతే జిల్లాకు కాళేశ్వరమే దిక్కు

-మొదటిపేజీ తరువాయి

ఎల్లంపల్లికి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. అక్కడి నుంచి వరదకాలువ ద్వారా గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినట్లుగా రివర్స్‌పంపింగ్ విధానంతో పోచంపాడ్ ప్రాజెక్ట్‌ను నింపి, చెరువులు, కుంటలు, అలుగులు పారించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. రాజకీయాలు పక్కనపెట్టి రైతుల సంక్షేమం గురించి ఆలోచించాలని రేవంత్‌రెడ్డికి హితవు పలికారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో కేవలం 15టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉన్నదని, ప్రస్తుతం ఎగువ ప్రాంతాల నుంచి కేవలం 1,100క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మాత్రమే వస్తున్నదని చెప్పారు. ఎస్సారెస్పీ, కాకతీయ కాలువ, వరద కాలువ, ప్యాకేజీ 21, గుత్ప, అలీసాగర్, చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతలపై ఆధారపడిన నిజామాబాద్, ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్, బోధన్ నియోజకవర్గ రైతులు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

**వృథాగా పోతున్న గోదావరి జలాలు..**

ఎగువన గోదావరిలో నీరు లేకున్నా ప్రాణహిత నది ద్వారా ప్రస్తుతం లక్ష క్యూసెక్కుల నీళ్లు మేడిగడ్డ వద్దకు చేరుకుని వృథాగా కిందకు(ఆంధ్రాకు) వెళ్లిపోతున్నాయని, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వృథాగా పోయే జలాలను ఒడిసిపట్టి తెలంగాణ పొలాలను తడపాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను డిజైన్ చేశారని గుర్తు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కేవలం రెండు పిల్లర్లు మాత్రమే కుంగితే ప్రాజెక్ట్ మొత్తం పనికిరాకుండా పోయిందనే భ్రమలు కల్పిస్తూ రెండున్నరేండ్లుగా రేవంత్‌రెడ్డి ప్రాజెక్ట్‌ను పడావు పెట్టారని మండిపడ్డారు.

డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ కింద ఎల్అండ్‌టీ సంస్థ దాదాపు రూ.400కోట్ల సొంత ఖర్చుతో ఉచితంగా మరమ్మతులు చేయడానికి ముందుకొచ్చినా.. కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతించకపోవడం వారి కక్షసాధింపు చర్యలకు నిదర్శనమన్నారు. రూ.94వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ.4వేల కోట్ల విలువైన మేడిగడ్డ బ్యారేజీలో కేవలం రూ.400కోట్ల విలువైన రెండు పిల్లర్లు మాత్రమే కుంగాయని వెల్లడించారు. కేవ లం రెండుపిల్లర్ల సాకు చూపి మొత్తం బృహత్తర ప్రాజెక్ట్‌ను నిరుపయోగంగా మార్చడం దారుణమని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేడిగడ్డ బ్యారేజీతో ఎలాంటి సంబంధం లేకుండానే నీటిని ఎత్తిపోసే అద్భుతమైన ఇంజినీరింగ్ వ్యవస్థను కేసీఆర్ అప్పుడే సిద్ధం చేసి ఉంచారని



ప్రశాంత్‌రెడ్డి గుర్తు చేశారు. మేడిగడ్డ బ్యారేజీకి 4కిలోమీటర్ల దూరంలో ఉన్న కన్నెపల్లి పంప్‌హౌస్ మోటర్లను ఆన్‌చేస్తే చాలని, అక్కడ సిద్ధంగా ఉన్న పంప్‌హౌస్ బటన్ నొక్కితే కాళేశ్వరం నీరు నేరుగా అన్నారం, సుందిళ్ల మీదుగా ఎల్లంపల్లికి చేరుతుందన్నారు.

ఎల్లంపల్లి ద్వారా వరదకాలువలోకి నీళ్లుపోసి రివర్స్‌పంపిగ్ ద్వారా ఎస్సారెస్పీ నింపాలన్నా రు. మళ్లీ ఎస్సారెస్పీ నుంచి కాకతీయ, సరస్వతీ కాలువల ద్వారా నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలకు సాగునీటిని అందించవచ్చని చెప్పారు. వరదకాలువ ద్వారా నీటిని రివర్స్‌పంపింగ్ చేయడంతో బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని కమ్మర్‌పల్లి, మోర్తాడ్, బాల్కొండ మండలాల్లో, ఎస్సారెస్పీ కాకతీయ కాలువ ద్వారా మెండోరా, ఏర్గట్ల మండలాలు, కాళేశ్వరంలో భాగమైన ప్యాకేజీ–21 ద్వారా మోర్తాడ్, భీమ్‌గల్, వేల్పూర్ మండలాల్లోని సుమారు 70శాతం గ్రామాలకు సాగునీటిని అందించవచ్చని ఎమ్మెల్యే వివరించారు. ఎస్సారెస్పీ నుంచి గుత్ప, అలీసాగర్ ప్రాజెక్టుల కింద ఉన్న నిజామాబాద్ జిల్లాలోని అనేక గ్రామాలకు సాగునీటిని అందించవచ్చని ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

**రైతులు జాగృతం కావాలి..**

రేవంత్‌రెడ్డి దేవుండ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పినందుకే రాష్ట్రంలో వర్షాలు కురవడం లేదని అన్నారు. కాళేశ్వరంలో భాగంగా కేసీఆర్ ఇదివరకే కట్టి ఉంచిన కన్నెపల్లిపంప్‌హౌస్‌తోపాటు అన్నారం, సుందిళ, ఎల్లపంలి పంప్‌హౌస్, మూడు కాళేశ్వరం రివర్స్‌పంపింగ్ మోటర్లు, ప్యాకేసీ 21 మోటర్లు ఆన్‌చేసి రైతులకు సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులందరినీ కలుపుకుని కన్నెపల్లి పంప్‌హౌస్, కాళేశ్వరం రివర్స్ పంపింగ్ మోటర్ల బటన్లను తామే స్వయంగా నొక్కి నీటిని విడుదల చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై రైతులు జాగృతమై పోరాటంలో బీఆర్ఎస్‌తో కలిసిరావాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సమావేశంలో శేఖర్‌రెడ్డి, కల్లెడ ఏలియా, నాగధర్‌రెడ్డి, బద్దం ప్రవీణ్‌రెడ్డి, రాజాపూర్ణానందం, బద్దం రవి, బద్దంఅశోక్, ఆర్మూర్ మహేశ్, ఏలేటి రమేశ్, బోగ ఆనంద్, పర్స దేవన్న, పాపాయి పవన్, గోపిడి సత్యనారాయణ, ఏనుగు రాజేశ్వర్, నవీన్, ఇంతియాజ్, యూసుఫ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పరికరాల మరమ్మతుల్లో జాప్యం

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని ప్రధాన ఆసుపత్రుల్లో బయో మెడికల్ ఇంజినీర్ల కొరత వేధిస్తోంది. పరికరాలు, యంత్రాల్లో సాంకేతిక లోపం తలెత్తినా, చిన్నపాటి సమస్య ఎదురైనా వాటికి మరమ్మతులు కరవవుతున్నాయి. రోజులు, వారాల తరబడిగా అవి మూలనపడుతున్నాయి. ఈ క్రమంలో రోగులు ప్రైవేటు ల్యాబ్ సెంటర్లను ఆశ్రయించి జేబులు గుల్లచేసుకుంటున్నారు. రెండు జిల్లాల్లోని ప్రధాన ఆసుపత్రులకు ప్రభుత్వం రూ.కోట్ల విలువైన ఎక్స్‌రే, సీటీ స్కాన్, డయాలసిస్, ఆక్సిజన్ ప్లాంట్, ఐసీయూ తదితర పరికరాలు, యంత్రాలను అందజేసింది. చెడిపోతే వాటిని బాగుచేసే బయో మెడికల్ ఇంజినీర్లు స్థానికంగా లేరు. ఆయా పరికరాలు, యంత్రాలను తయారు చేసిన సంస్థలకు చెందిన హైదరాబాద్, ఇతర నగరాల నుంచి ఇక్కడికి రప్పిస్తున్నారు. వారు వచ్చేదాకా రోజుల తరబడిగా వేచి ఉండాల్సి వస్తోంది. కామారెడ్డి జీజీహెచ్‌లోని ఎక్స్–రే యంత్రం ఈ ఏడాది మూడు సార్లు చెడిపోయింది. దీనికి మరమ్మతులు చేయించేందుకు వైద్యాధికారులకు తలకుమించిన భారమైంది. ఆక్సిజన్ ప్లాంటు కూడా కొన్ని నెలల క్రితం చెడిపోయింది. మరమ్మతులు చేపట్టలేదు. నిజామాబాద్ జీజీహెచ్‌లోని సీటీ స్కాన్ యంత్రం కూడా తరచూ చెడిపోతోంది.

**భారంగా నిర్వహణ..**

వైద్య పరికరాలు కొనుగోలు చేసేటప్పుడే ప్రభుత్వం వాటికి రెండు లేదా మూడేళ్లకు నిర్వహణ(మెయింటెనెన్స్) ఛార్జీలు చెల్లిస్తోంది. ఆ గడువులో పరికరాలు, యంత్రాలు చెడిపోతే ఆయా కంపెనీల బయో మెడికల్ ఇంజినీర్లు వచ్చి బాగు చేస్తారు. గడువు ముగిసిన తర్వాత నిర్వహణ ఛార్జీలను పునరుద్ధరించుకోకపోతే ప్రభుత్వమే ఆ ఖర్చులను భరించాల్సి వస్తోంది. బయోమెడికల్ ఇంజినీర్లు వచ్చే ప్రాంతాన్ని బట్టి రూ.2 వేల నుంచి రూ. 5 వేల వరకు చెల్లించాల్సి ఉంటుంది. పైగా ఏదైనా విడిభాగం దెబ్బతింటే దాన్ని తెప్పించి అమర్చడానికి మరికొన్ని రోజులు, వారాల సమయం



పడుతుంది. ఇలా వైద్య పరీక్షలకు ఆటంకం తలెత్తి రోగులు ఇబ్బందులు పడుతున్నారు. చెడిపోయిన పరికరాలు, యంత్రాలకు సత్వరం మరమ్మతులు చేసేలా బయో ఇంజినీర్ల నియామకానికి సంబంధించి ప్రత్యేక విభాగాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య వర్ధంతి.80.వ




**ప్రజా జ్యోతి బోధన్ జులై 05..** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలను బోధన్ పట్టణ కురుమ సంఘం, ఐటీ వింగ్స్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి మాట్లాడుతూ.. నైజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో దొడ్డి కొమరయ్య చూపిన ధైర్యం, చేసిన త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రాణాలర్పించిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ?కురుమల సంక్షేమం, హక్కుల సాధన కోసం సమిష్టిగా ముందుకు సాగడమే కొమరయ్యకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం ఐటీ వింగ్స్ ఆధ్వర్యంలో పేద విద్యార్థినికి ఒక సైకిల్, మరో 40మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, కురుమ సంఘం ప్రతినిధులు, నిర్వాహకులు పెంట శ్రీనివాస్, జె. శ్రీనివాస్, మల్లేష్, పెంట రాజ్ కుమార్, శివకుమార్, శంకర్, సుశాంత్, అనుదీప్, కురుమ సంఘం బోధన్ అధ్యక్షులు వీరయ్య, గంగాధర్, మండల అధ్యక్షులు మేడి రవి, శంకర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రెంజర్ల రాజేష్..






**ప్రజా జ్యోతి బోధన్ జూలై 5...** నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల హిందూ సంఘాల వారు ఏకమై గత రెండు రోజుల క్రితం హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేంజర్ల రాజేష్ అనే వ్యక్తి దళిత యువకులను లంజాకొడకా అనే పదంతో హిందువులను దూషించి మాట్లాడిన రెంజర్ల రాజేష్ పై వివేకనంద ఫౌండేషన్ ఫౌండర్ సంతోష్ అన్న గణేష్ హిందూ సంఘాల వారందరూ కలిసి రుద్రూర్ పోలీస్ స్టేషన్లో రెంజర్ల రాజేష్ అనే వ్యక్తిపై కంప్లైంట్ ఇవ్వడం జరిగింది తాను కూడా ఒక హిందువుగా ఉన్న విషయాన్ని మరిచిపోయి నోటికి వచ్చిన పదాజాలంతో హిందువులకు అనుచిత వ్యాఖ్యలు మాట్లాడినందుకు బీసీలు ఎస్సీలు సమాధుల వద్దకు ఎందుకు వస్తారు అనే మాటలు మాట్లాడిన రాజేష్ పై తప్పనిసరిగాచర్య తీసుకోవాలని ఆయన దిష్టిబొమ్మను రుద్రూర్ చౌరస్తాలో కాల్చివేయడం. జరిగింది. హిందువులలో విభేదం తీసుకురావడం చాలా తప్పు అని మనమంతా ఐక్యంగా ఉండాలని హిందూ సంఘాలన్నీ ఏకమై ఐక్యతతో ఉండడం హిందూ ధర్మం అని అన్నారు కానీ రాజేష్ అనే వ్యక్తికి హిందూ ధర్మం గురించి తెలియదు హిందువులను విడదీయడం హిందువులపై అన్చిత వ్యాఖ్యలు చేయడం చాలా విచారకరమని పలు హిందూ సంఘాల వారందరూ కలిసి వెలిసి ఉంటున్నారని ఎస్సీ బీసీ అంటూ మేము ప్రస్తుతం బీసీలు ఎస్సీ ల ఇండ్లలో కిరాయికి ఉంటున్నాం రాజేష్ పై చట్టరీత్య చర్య తీసుకోవాలని లేనియెడల రోడ్లపై ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని దేశం కోసం ధర్మం కోసం మాట్లాడాల్సిన హిందూ హిందువులను విడదీయడం హిందువులను తిట్టడం ఇతనికి అలవాటైపోయింది

# ఆందోళనలో అన్నదాతలు

-మొదటిపేజీ తరువాయి

ఏపుగా పెరగలేదు. కాలం తరుముతుండడంతో రైతులు చేసేదేమీ లేక అంతంత మాత్రంగా పెరిగిన జీలుగ పంటనే దుక్కిలో దమ్ము చేసి పంటల సాగుకు సిద్ధమవుతున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవకపోతాయన్న ఆశతో రైతులు సాగు పనులు ప్రారంభించారు. వరి నారు పోయడం దాదాపుగా పూర్తికాగా, అది ఏపుగా కూడా పెరగడంతో నాట్లు వేసే పనులు ప్రారంభించారు. ఇక్కడి ప్రాంత రైతులు మొత్తం బోరు బావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారు. జోరుగా వర్షాలు కురిసి వాగులు జలకళ సంతరించుకొని, భూగర్భ జలాలు పెరిగితేనే బోరు బావుల ద్వారా పంటలకు నీరు అందించే అవకాశం ఉంటుంది. ఇప్పటికే యాసంగిలో రైతులు తమ పంటలను గట్టెక్కించడానికి బోరుబావులను వినియోగించుకోవడంతో భూగర్భ జలాలు అడుగంటాయి. ఇప్పుడు వర్షాలు కురిసి భూగర్భ జలాలు పెరిగితేనే పంటలు గట్టెక్కనున్నాయి. ఎల్‌నినో తమను ఏం చేస్తుందోనని ఆందోళన మధ్య సాగు పనులు ప్రారంభించారు.

**'యాప్'తో కష్టాలు..అరకొరగా ఎరువులు..**

రైతులు వరి పంటలో ఎకరాకు మూడు బస్తాల యూరియా వేస్తారు. కానీ ప్రభుత్వం ఈసారి దానికి కోత విధించింది. ప్రతి రైతుకు కచ్చితంగా ఒక ఎకరాకు రెండు బస్తాల యూరియా మాత్రమే పంపిణీ చేస్తున్నది. అది కూడా రెండు విడుతలుగా అందజేస్తున్నది. దీంతో రైతు మొదటి విడుతలో ఎకరాకు ఒక బస్తా యూరియాతోనే సరిపెట్టుకోవాల్సి వస్తున్నది. అది కూడా యాప్ ద్వారా సరఫరా చేయడంతో రైతులు నెల రోజుల పాటు ప్రతిరోజూ యూరియా కోసం తిప్పలు పడాల్సి వచ్చింది.

